## ALUMNI STUDENTS CONTRIBUTION




**ALUMNI STUDENTS OF MBA 2011-13 BATCH CONTRIBUTED REFRIGIRATOR, RICE AND BASIC NEEDS TO KONASEEMA DEAF AND DUMB ORPHANAGE, RAZOLE.**



మంగళవారం | ఆగస్టు 13, 2019

# ఆశ్రమానికి ఫ్రిజ్, నిత్యావసరాలు అందజేసిన బీవీసీ విద్యార్థులు



అమలాపురం, ఆగస్టు 12 (గోదావరి విలేఖరి) : భట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కాలేజ్ 2011-13 సంవత్సరం ఎంబీఏ విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రాజోలులోని కోనసీమ చెవిటి మూగా ఆశ్రమంలో విద్యార్థులకి ఆహారం నిల్వ ఉంచడానికి అనుకూలంగా గోద్రెజ్ రిఫ్రిజిరేటర్ తో పాటు కొన్ని నెలలకి సరిపడా బియ్యం, పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసరాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో స్నేహితులలో కొంతమంది హాజరై అందరి తరుపున ఆశ్రమం ఫౌండర్ అండ్ ఇంచార్జి కృపారావు, విద్యార్థులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ సత్యనారాయణ పాల్గొని తమ విద్యార్థుల సేవాగుణంకి ఆనందం వ్యక్తం చేశారు. ఆశ్రమం ఫౌండర్, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరు గన్నమ్, కిరణ్ చీకట్ల, ఆకుల ప్రకాష్, ఆకుల పరమేశ్, చెల్లుబోయిన చిన్న (రాజోలు), తోరం రాము, అయ్యప్ప స్వామి, ఆదుర్తి దొరబాబు తో పాటు మరికొంత మంది మిత్రులు పాల్గొన్నారు.

.మలికిపురం పోలీస్ స్టేషన్ పై దాడి అమానుషం

**ALUMNI STUDENT INTERACTION**

Ms Y Reshma of 2010-14 batch of EEE department interacted with students on 10$^{th}$ Jan 2019.





**TECH-TALK ON EMERGING TECHNOLOGIES**

Former student PVPSV Bharath addressed students on emerging technologies and soft skills in the month of 16th October 2018





# ALUMNI MEET 2018




## 'బీవీసీ'లో పూర్వ విద్యార్థుల కలయిక



భట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో కలసిన పూర్వ విద్యార్థులు

**అమలాపురం రూరల్, సెప్టెంబరు 16:** ప్రముఖ బహుళజాతి కంపెనీల్లో ఉద్యోగులుగా పనిచేస్తున్న భట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థులు తిరిగి చదువులమ్మ చెట్టునీడన ఆదివారం కలుసుకున్నారు. కళాశాలలో ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసిన అనంతరం బహుళజాతి కంపెనీలైన ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టీ, టెక్‌మహీంద్ర, హెచ్‌సీఎల్ తదితర కంపెనీల్లో పనిచేస్తున్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూర్వపు విద్యార్థి వెంకటేష్ మాట్లాడుతూ నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను బీవీసీలో అభ్యసించడం వల్లే నేడు ఇన్ఫోసిస్‌లో సీనియర్ సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగం లభించిందని ఆనందంగా చెప్పారు. ఇలా పలువురు తమ అనుభూతులను వివరించారు. కోఆర్డినేటర్ అడబాల కుమార్, శర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బోనం కనకయ్య, ఛైర్మన్ బోనం వెంకటరాజేష్, వైస్‌ఛైర్మన్ బోనం కృష్ణసతీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీఎంవీ ప్రసాద్, ఏవో జక్కం వెంకటకృష్ణారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.


ఆంధ్రజ్యోతి Mon, 17 September 2018
https://epaper.andhrajyothy.com/c/32251316

# బీవీసీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అమలాపురం రూరల్: పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న కళాశాలలో ఓ సారి సరదాగా ఆత్మీయంగా కలుసుకుని.. పాత జ్ఞాపకాలను తలుచుకుని.. పాఠాలు చెప్పిన గురువులను కలుసుకున్నారు. అమలాపురం మండలం భట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో విద్య పూర్తి చేసుకున్న వివిధ విభాగాలకు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ పూర్వ విద్యార్థులు ప్రముఖ బహుళ జాతీయ కంపెనీలైన ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టి, టెక్ మహేంద్ర, మీల్, హెచ్‌సీఎల్ తదితర కంపెనీల్లో విధులు నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. ఇంజనీర్లుగా వారి అనుభవాలను కళాశాల విద్యార్థులకు వివరించారు. వెంకటేష్ అనే పూర్వ విద్యార్థి మాట్లాడుతూ బీవీసీలో నాణ్యమైన విద్యను బోధించడం వల్ల తాను ఇన్ఫోసిస్‌లో సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తున్నానని చెప్పాడు. బీవీసీ అధినేత బోనం కనకయ్య, చైర్మన్ బోనం రాజేష్, వైస్ చైర్మన్ సతీష్‌లు మాట్లాడుతూ విద్యార్థులను ఉపాధికి అనువుగా తీర్చిదిద్దడం తమ ధ్యేయమని, తమ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని అన్నారు. సాంకేతిక రంగాలలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులకు విద్యార్థులు, ఉద్యోగులు అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ జీఎంవీ ప్రసాద్, కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి ఆడబాల కుమార్, శర్మ, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.